# నమస్తే తెలంగాణ | DISTRICT SUPPLEMENT

# సిద్దిపేట

శుక్రవారం 5 జనవరి 2024
FRIDAY, JANUARY 5, 2024 | SIDDIPET | పేజీలు : 8 PAGES


విద్య, వైద్య, మహిళా సంక్షేమంపై ప్రత్యేక దృష్టి

పార్లమెంట్ ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహిస్తాం

సంగారెడ్డి కలెక్టర్ వల్లూరు క్రాంతి

కలెక్టరేట్‌లో బాధ్యతల స్వీకరణ

అధికారులతో టెలీ కాన్ఫరెన్స్

5

## ద్విముఖ వ్యూహంతో సంగారెడ్డి అభివృద్ధి

ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాల అమలుకు ప్రాధాన్యం



సంగారెడ్డి కలెక్టర్‌గా బాధ్యతలు స్వీకరిస్తున్న వల్లూరు క్రాంతి

**సంగారెడ్డి జిల్లా సమగ్రాభివృద్ధికి** ద్విముఖ వ్యూహంతో ముందుకెళ్తామని కలెక్టర్ వల్లూరు క్రాంతి తెలిపారు. గురువారం సంగారెడ్డి సమీకృత కలెక్టరేట్‌లో కలెక్టర్‌గా ఆమె బాధ్యతలు స్వీకరించారు. అనంతరం కలెక్టరేట్ నుంచి ప్రజాపాలన నిర్వహణ, దరఖాస్తుల డేటాఎంట్రీపై రెవెన్యూ డివిజనల్ అధికారులు, మున్సిపల్ కమిషనర్లు, నియోజకవర్గ, మండల ప్రత్యేక అధికారులు, ఎంపీడీవోలు, తహసీల్దార్లతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. ప్రజాపాలన దరఖాస్తులను ఈనెల 16 నాటికి డేటాఎంట్రీ పూర్తి చేయాలన్నారు. వచ్చే పార్లమెంట్ ఎన్నికలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. జిల్లాలోని అన్ని పంచాయతీలు, మున్సిపల్ వార్డుల్లో ప్రజాపాలన కార్యక్రమాన్ని సజావుగా నిర్వహించాలని అధికార యంత్రాంగాన్ని ఆదేశించారు.

- సంగారెడ్డి, జనవరి 4 (నమస్తే తెలంగాణ)/సంగారెడ్డి

## కొనసాగుతున్న ప్రజాపాలన

- అర్హులందరికీ ఆరు గ్యారెంటీలు ప్రకటించిన ప్రభుత్వం
- రేపటి వరకు దరఖాస్తుల స్వీకరణ
- ఆధార్ అప్‌డేట్‌కు సెంటర్ల వద్ద పడిగాపులు
- సందేహాలు నివృత్తి చేయని అధికారులు

-లోపలి పేజీల్లో..



మెదక్‌లో మాట్లాడుతున్న కలెక్టర్ రాజర్షి షా

ఉమ్మడి మెదక్ జిల్లావ్యాప్తంగా ప్రజాపాలన కార్యక్రమం కొనసాగుతున్నది. అర్హులందరికీ ఆరు గ్యారెంటీలు అమలు చేస్తామని ప్రభుత్వం ప్రకటించిన విషయం తెలిసిందే. గ్రామ, వార్డు సభల వద్ద ప్రజలు ఆయా పథకాల కోసం అర్జీలు పెట్టుకుంటున్నారు. దరఖాస్తు ఫారాలు నింపడంలో అనేక సందేహాలు ఉన్నప్పటికీ అధికారులు నివృత్తి చేయడం లేదు. ప్రభుత్వం ప్రకటించిన ఆరు పథకాలకు ఆధార్, రేషన్‌కార్డు తప్పనిసరి చేయడంతో అప్‌డేట్ కోసం ఆయా సెంటర్ల వద్ద ప్రజలు పడిగాపులు కాస్తున్నారు. గురువారం పలు గ్రామాలు, పట్టణాల్లో కొనసాగుతున్న కార్యక్రమాన్ని ఉన్నతాధికారులు పరిశీలించారు.

- నమస్తే తెలంగాణ నెట్‌వర్క్, జనవరి 4

## అయోధ్యలో.. అన్నదాన భాగ్యం





అమర్నాథ్‌లో అన్నదానం చేస్తున్న దృశ్యం (ఫైల్)

రాములోరి చెంత అన్నదానం..

సిద్దిపేట అమర్‌నాథ్ అన్నదాన సేవాసమితికి అవకాశం

45 రోజుల పాటు అన్న వితరణ

- క్షేత్రపురిలో 3వ లంగర్ కేటాయింపు
- ఈనెల 15 నుంచి ఫిబ్రవరి 28 వరకు అన్నదానం

4

**అయోధ్యలో** రామమందిర ప్రారంభోత్సవ వేళ అక్కడ అన్నదానం చేసే భాగ్యం సిద్దిపేటకు చెందిన అమర్‌నాథ్ అన్నదాన సేవా సమితికి దక్కింది. సుమారు 45 రోజుల పాటు రోజుకు సుమారు 7వేల మందికి అన్నదానం చేసే అవకాశాన్ని కల్పించారు. ఈనెల 22న రామమందిరం ప్రారంభోత్సవ నేపథ్యంలో రెండు నెలల కిందట అయోధ్య ఆలయ కమిటీతో వీరు సమావేశం కాగా, దక్షిణ భారతదేశం నుంచి తొలిసారి అన్నప్రసాద వితరణకు ఒక కేంద్రాన్ని కేటాయించారు. అయోధ్యలోని రామ మందిరానికి సమీపంలోని క్షేత్రపురిలో ఏర్పాటు చేసిన 3వ నెంబర్ లంగర్‌లో ఈనెల 15వ తేదీ నుంచి ఫిబ్రవరి 28 వరకు అన్నదానం చేయనున్నారు. - సిద్దిపేట, జనవరి 4

## నల్లవాగు నీటి విడుదల

940 ఎకరాల్లోని ఆరుతడి పంటలకు సాగునీరు

నీరు వృథా చేయకుండా సాగుకు వాడుకోవాలి

నారాయణఖేడ్ ఎమ్మెల్యే సంజీవరెడ్డి

4



సిర్గాపూర్ మండలం నల్లవాగు ప్రధాన కాల్వల ద్వారా పంటలకు నీటిని వదులుతున్న నారాయణఖేడ్ ఎమ్మెల్యే సంజీవరెడ్డి, ప్రజాప్రతినిధులు

## డ్యూయల్ డిగ్రీతో బంగారు భవిష్యత్తు

మల్టీ స్పెషలైజేషన్ డిగ్రీతో విద్యార్థులకు మంచి కెరీర్

కేఎల్ డీమ్డ్ యూనివర్సిటీ ఆలిండియా అడ్మిషన్స్ డైరెక్టర్ డాక్టర్ జే శ్రీనివాస్‌రావు

రుద్రారంలో నమస్తే తెలంగాణ, తెలంగాణ టుడే, కేఎల్ యూనివర్సిటీ ఆధ్వర్యంలో విద్యార్థులకు సెమినార్

8




నమస్తే తెలంగాణ, తెలంగాణ టుడే, కేఎల్ యూనివర్సిటీ ఆధ్వర్యంలో రుద్రారంలో నిర్వహించిన సెమినార్‌లో లక్కీడ్రా విజేతలతో అడ్వర్టయిజ్‌మెంట్ జీఎం సురేందర్‌రావు, ఏజీఎం రాజిరెడ్డి, శ్రీచైతన్య కళాశాల ఏజీఎం రవికుమార్, కేఎల్ యూనివర్సిటీ అజీజ్ నగర్ క్యాంపస్ ప్రిన్సిపాల్ డాక్టర్ రామకృష్ణ, రీజినల్ మేనేజర్ రాజేశ్ తదితరులు